
## పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు తీరును పరిశీలించిన సిపి





పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ జేఎన్టీయూ,రామగిరి లో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ శ్రీనివాస్ ఐపిఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు వేళ పోలీస్ బందోబస్తూ ఏర్పాట్లను కూడా పోలీస్ కమిషనర్ అధికారులతో పరిశీలించారు. ముఖ్యంగా బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి కనీస వసతులను ఏర్పాటు చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులనుహా అదేశించారు.

## బండి సంజయ్ గెలుపు తో మానకొండూర్ లో సంబరాలు

### బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో బిజెపి గెలుపు సంబరాలు





పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు తీరును పరిశీలించిన సిపి పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ జేఎన్టీయూ,రామగిరి లో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ శ్రీనివాస్ ఐపిఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు వేళ పోలీస్ బందోబస్తూ ఏర్పాట్లను కూడా పోలీస్ కమిషనర్ అధికారులతో పరిశీలించారు. ముఖ్యంగా బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి కనీస వసతులను ఏర్పాటు చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులనుహా అదేశించారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఒక గేదె మృతి



జనవాహిని న్యూస్ ప్రతినిధి జూన్ 04 :- మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని వెంకట్ రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు ప్యార్ కంపల్లి గోపాల్ కు చెందిన పాడి గేదె సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో మేత కోసం సంచరిస్తున్న గేదె పక్కన ఉన్న ఎల్టి లైన్స్ స్తంభం సపోర్ట్ వైరుకు తగిలి మృతి చెందినట్లు రైతు వివరించారు వెంకట్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన బసిరెడ్డి తండ్రి భీమిరెడ్డి పొలంలో బోరుబావి దగ్గర ఘటన జరిగినట్లు గుర్తించడం జరిగింది. ఎల్ టి లైను కసారముకు జంపర్ తగలడంతో స్తంభానికి ఉన్న సపోర్ట్ వైర్ కు ఎలాంటి ఫీజు లేకపోవడంతో ప్రమాదం జరిగినట్టు గుర్తించడం జరిగింది బాధితుడు వివరించారు. ప్రమాదాన్ని గుర్తించక అటుగా ఆహారం కోసం వెళ్లిన గేదె సపోర్టు వైరు తగిలి అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని గోపాల్ వివరించారు పాలు అమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న గోపాల్ బర్రె మృతి చెందడంతో దిగ్భ్రాంతి గురికావలసి వచ్చిందని విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే సుమారు 80 వేల విలువచేసే పాడిగేదే మృతి చెందిందని రైతు తమ ఆవేదన వ్యక్తం చేశారు.విద్యుత్ శాఖ అధికారులు,ప్రభుత్వం తరపున ఆదుకొని సహాయం చెయ్యాలని గోపాల్ కోరుతున్నాడు. అలాగే పాత కరెంట్ తీగలు తెగి పోవడం వలన 30సం క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ కరెంటు లైన్లు స్తంభాలు కావడం వలనే గ్రామంలో తరచుగా ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, గ్రామస్తులు పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.లూజు లైన్లు కూడా సరి చేయడం లేదని వివరించారు.ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా కొత్త విద్యుత్ లైన్లు,స్తంభాలు ఏర్పాటు చేయాలని బొమ్మికుంట తండా ప్రజలు కోరుకుంటున్నారు.

## కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఎమ్మెల్యేలతో కలసి పత్రిక సమావేశం నిర్వహించన మంత్రి పొన్నం ప్రభాకర్



జనవహిణి బ్యూరో భానుబాబు :- కరీంనగర్ డిసిసి కార్యాలయం నుండి సిరిసిల్ల ,కరీంనగర్ డిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్యేలు అది శ్రీనివాస్,కావ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కలిసి..పత్రిక సమావేశం మంత్రి పొన్నంప్రభాకర్. దేశ వ్యాప్తంగా ఎగ్జిట్ పోల్స్ తలకిందులు చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి ఫలితాల పై యావత్ కాంగ్రెస్ కార్యకర్తలంతా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాం.కరీంనగర్ లోక్ సభ నుండి ప్రతి ఒక్కరం ఇండియా కూటమి నాయకత్వానికి ముఖ్యంగా మా నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు ఖర్గే , సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ ,ఇండియా కూటమి సభ్యులకు హృదయ పూర్వక అభినందనలు తెలుపుతున్నాం.దేశ వ్యాప్తంగా ఉన్న చానెల్స్ అన్ని ఇండియా కూటమికి సీట్లు రావని ఎగ్జిట్ పోల్స్ ఇచ్చాయి.అందరి అంచనాలు తల కిందులు చేస్తూ బీజేపీ ముఖ్యమంత్రులను అరెస్టు చేసిన ఈడిలను ఉపయోగించుకొని మొత్తం ప్రతిపక్షాలను గొంతు నొక్కే ప్రయత్నం చేసి భయభ్రాంతులకు గురి చేసిన ప్రజాస్వామ్యం బతకాలని ఇండియా కూటమి సభ్యులను ఇంత పెద్ద ఎత్తున గెలిపించిన వారికి ప్రజాస్వామ్యం పట్ల వారికున్న ప్రేమ స్పష్టం అవుతోంది.తెలంగాణ లో కూడా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో ఎమ్మెల్యే గా శ్రీ గణేష్ 10 వేల పైచిలుకు మెజారిటీ తో గెలవడం 5 నెలల రేవంత్ రెడ్డికి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రశంస గా భావిస్తున్నాం.గణేష్ గెలుపుకు హృదయపూర్వక శుభాకాంక్షలు..కరీంనగర్ లోక్ సభలో రాజేందర్ రావు గెలుపు కోసం ఎమ్మెల్యేలు , మాజీ ఎమ్మెల్యేలు , నేతలు ,మండల అధ్యక్షులు ,బూత్ ఇంచార్జి లు , కార్యకర్తలు అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసారు.మూడు దఫాలుగా ముఖ్యమంత్రి పర్యటనకు హుజురాబాద్కి ఒకసారి ,సిరిసిల్ల సభకి రాహుల్ గాంధీ నామినేషన్ ఉన్న కారణంగా ముఖ్యమంత్రి ఆలస్యంగా రావడం ,కరీంనగర్ వర్షం వల్ల సభ రద్దైన..రాహుల్ గాంధీ ఇతర కార్యక్రమాల వల్ల రాకపోయినా కార్యకర్తల కృషితో రాజేందర్ రావు కి 3లక్షల 54వేల పై చిలుకు ఓట్లు రావడం కార్యకర్తల కృషి .గతంలో ఎంపిగా చేసిన ఆయన లక్ష ఓట్లు కోల్పోయి మూడవ స్థానానికి పరిమితం అయ్యారు..బీజేపీ గెలిచిన అభ్యర్థి మతపరమైన విద్వేషాలు మాని ప్రజా సమస్యల పై దృష్టి సారించాలి.నరేంద్ర మోడీ ప్రభావం తమిళనాడు లో పని చేయలేదు.. పనిచేసిన దగ్గర ఇలాంటి మెజారిటీ వచ్చింది.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గెలిచిన ఎంపి మతపరమైన అంశాలకు , విద్వేషాలను కరీంనగర్ పరిమితం కావద్దని అభివృద్ధి పరిమితం కావాలని గెలిచిన ఎంపి కి మా అందరి తరుపుతున్న శుభాకాంక్షలు చెబుతున్న ఉమ్మడి జిల్లాలో 8 మంది ఎమ్మెల్యేలుగా గెలిచాం.. కరీంనగర్ లోక్ సభ నుండి నలుగురు ఎమ్మెల్యేలం గెలిచాం.రాబోయే కాలంలో ఈ లోక్ సభ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టంతో కాంగ్రెస్ కంచుకోట గా చేసుకుంటాం.కాంగ్రెస్ కార్యకర్తలు అదైర్యపడద్దు .. కాంగ్రెస్ పార్టీ నైతిక గెలుపు .కాంగ్రెస్ పార్టీ లేదని చెప్పిన ముగ్గురు ఎమ్మెల్యేలు ,ఇద్దరూ మాజీ మంత్రులు దగ్గర కూడా వారికి మెజారిటీ రాని పరిస్థితి.బిఆర్ఎస్ ఓట్లు అడగని పరిస్థితి.మీ అందరి కష్టం తో 3 లక్షల 54 వేల ఓట్లు సాధించాం .భవిష్యత్ లో మండలాలు , మున్సిపాలిటీ లు ,వార్డు మెంబర్లు కూడా కాంగ్రెస్ గెలుచుకుంటుంది.కరీంనగర్ లోక్ సభలో మేము ఓడిపోయినప్పటికి మా పార్లమెంట్ సభ్యుడు లేకున్న ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు అందజేస్తాం.ఇప్పుడు గెలిచిన పార్లమెంట్ సభ్యుడు ఏం చేశాడో చెప్పలేదు.. మతం పేరు చెప్పి ఓట్లు అడిగాడు.కరీంనగర్ లోక్ సభ కి ఇప్పుడు గెలిచిన తరువాత ఏం చేస్తావు చెప్పాలి .ప్రతి సారి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి సింపతీ తో ఎంపి గా గెలలవచ్చని భవిష్యత్ లో అనుకుంటే నడవదు .రేవంత్ రెడ్డి నాయకత్వంలో కార్యకర్తలకు ఇబ్బంది లేకుండా ప్రజా పాలనలో మా పార్టీ ఉచిత బస్సు,500 కి సిలిండర్ అందిస్తున్నాం..ఎన్నికల కోడ్ తరువాత నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు ,అర్హులకు రేషన్ కార్డులు ,రైతు రుణమాఫీ , వరి బోనస్ అన్ని అందిస్తాం.రాష్ట్రంలో 8 పార్లమెంట్ స్థానాలు గెలిచాం..మిగిలిన స్థానాల్లో గట్టి పోటీ ఇచ్చాం..ఓడిపోయిన 8 లోక్ సభ స్థానాల్లో శాసన సభ స్థానాల వారీగా సమీక్షించుకుంటం.గెలిచిన ఓడినా పార్లమెంట్ ఇంచార్జి గా నా బాధ్యత వారికి క్షమాపణలు చెబుతున్న..అందరం కష్టపడ్డాం.. ముందు మరిన్ని విజయాలు సాధిస్తాం.భవిష్యత్ లో కరీంనగర్ లోక్ సభ కాంగ్రెస్ కంచుకోట గా ఉండి మిగిలిన స్థానాల కంటే బెస్ట్ రిజల్ట్ అందిస్తాం.ప్రజలు ఎందుర్కుంటున్న సమస్యలు ఉంటే నియోజకవర్గ మంత్రిగా నా దృష్టికి తీసుకురండి.కదనరంగంలో విద్వేషాలను , మత పరమైన అంశాలను ఎన్నికలకు ఉపయోగించుకున్నారు.ఆ పార్లమెంట్ సభ్యుడిని బుద్ధి కలిగి కరీంనగర్ అభివృద్ధికి కృషి చేయాలి.3లక్షల 54వెల ఓట్లతో నైతికంగా విజయం సాధించినం.మాకు ఓటు వేసిన వారికి హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్న దేవుడి పేరు మీద ,అక్షింతలు పేరు మీద ఓట్లు వేసిన వాళ్ళు మారాలి..అయోధ్యలో ,అమేథీలో బీజేపీ ఓడిపోంది.వారణాసిలో మోడీ హవా తగ్గింది.మతపరమైన ప్రేరణతో ఓట్లు వేసిన వారు ఆలోచన చేయాలి.వినోద్ లాంటి స్థానికేతరులు వెళ్ళిపోయి ఈ జిల్లాకి పీడ విరగడ కావాలి..ఎన్నికల కదన రంగం లో ప్రజల్లోకి చేర్చిన వారికి శుభాకాంక్షలు.5 నెలలుగా అన్ని రకాలుగా నియోజకవర్గంలో హుస్నాబాద్ లో ఉండి పనిచేస్తున్న మీరు ఇచ్చిన ఆశీర్వాదంతో తెలంగాణ లో ఎక్కడికి వెళ్ళిన మీరు గల్లా ఎత్తునేల చేస్తా అని చెప్పిన చేస్తున్న.ఈ ఓట్లు రావడానికి మండల అధ్యక్షులు,బూత్ ఇంచార్జీలు ,క్లస్టర్ ఇంచార్జిలు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నా వెలిచాల రాజేందర్ రావు, కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కరీంనగర్ లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గెలిచారు.మంత్రి ఎమ్మెల్యేలు పార్టీ ఇంచార్జి లు కార్యకర్తలు అహర్నిశలు శ్రమించారు.అత్యంత శ్రమకు ఓర్చి కాంగ్రెస్ పార్టీ నీ గెలుపు దిశగా తీసుకెళ్ళారు.పార్టీ అభ్యర్థి నీ కొన్ని కారణాలతో లేటుగా ప్రకటించడం జరిగింది.మాకు ప్రచారానికి కొంత సమయం మాత్రమే దొరికింది.. 15 రోజులు మాత్రమే ప్రచారం చేయగలిగాం.అంతకుముందు సంవత్సరం నుండి అక్షింతలు పేరుతో మతం పేరుతో బావిద్వేగమైన పేరుతో రెచ్చగొట్టారు.రాహుల్ గాంధీ భారత్ జోడియాత్ర ద్వారా దేశం మొత్తం మతవిద్వేషలు లేకుండా యాత్ర చేపట్టారు.మాకు సమయం సరిపోలేదు..ఇచ్చిన సమయంలోపు కాంగ్రెస్ శ్రేణులు అంత మంత్రి ఒక్కతాటిపైకి తెచ్చారు..స్వయంగా ముఖ్యమంత్రి చాలా ధైర్యంగా ఉండలని చెప్పారు..చాలా బాగా కొట్లాడారని చెప్పారు.ఎగ్జిట్ పోల్స్ 400 కి పైగా స్థానాలు వస్తాయి అన్నారు..కానీ సగానికి పైగా స్థానాలు ఇండియా కూటమి గెలుస్తుంది .మాకు ఆ విక్టరీ రూపంలో సంతోషం కలుగుతుంది.దేశంలో ఇండియా కూటమి వస్తుంది .రాహుల్ గాంధీ ప్రధాని అవతారు .అంతకన్నా సంతోషకరమైనది లేదు..మేము అనుకున్న రీతిలో కాకుండా ఓట్లు వేరే విధంగా వచ్చాయి.కచ్చితంగా విశ్లేషించుకుంటం.భావోద్వేగాలు రెచ్చగొట్టడం వల్లనేనా ఇంకా కారణాలు ఎంటి అని చర్చించుకుంటం.మంత్రి ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు మాకు 3 లక్షల 12 వేల ఓట్లు వచ్చాయి..మంత్రి నియోజకవర్గంలో 23వేల ఓట్ల మెజారిటీ వచ్చింది..లోకల్ బాడి ఎన్నికలు ఇంకా ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది.కాంగ్రెస్ పార్టీ ఆలోచనలకు అనుగుణంగా ముందుకు వెళ్తాం .

### ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే

రాజేందర్ రావు గెలుపు కోడ్ లోక్ సభ నియోజకవర్గం యావత్ పార్టీ. కార్యకర్తలు ,నాయకులు తీవ్రంగా శ్రమించారు..బీజేపీ లాగ భావోద్వేగాలు కాంగ్రెస్ పార్టీ రెచ్చగొట్టలేదు..మత విద్వేషాలను ఎన్నికల కోసం వాడుకోలేదు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు చెప్తూ ,రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి చేపట్టే కార్యక్రమాలు చేపట్టాం..డబ్బులు విచ్చలవిడిగా పంపిణీ చేసి ఎన్నికల్లో గెలవాలని చూశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి అనుకున్న రీతిలో ఓట్లు రాబట్టలేకపోయం..దానికి రాజేందర్ రావు క్షమించాలి.రాబోయే రోజుల్లో మరింత ముందుకు తీసుకుపోతాం.యుపిలో బీజేపీ డౌన్ ఫాల్ అవుతుంది.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఏ ఎన్నికలు అయినా ప్రజాభిప్రాయం మేరకు పనిచేస్తాం.రాజేందర్ రావుకి క్షమాపణలు చెబుతున్న బాధేస్తుంది.నేరుగా ప్రజల్లోకి వెళ్ళాం.వారి ఆశీర్వాదం తీసుకున్నాం.. వారు మత విద్వేషాలు రచ్చగొట్టారు.

